20CTR1:20CTR1.qxd 10/19/2026 11:35 PM Page 1



తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ల ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026

## నగరి మునిసిపల్ ఛైర్మన్‌గా
# శ్రీనివాసన్ ఏకగ్రీవం



పుత్తూరు(నగరి), అక్టోబరు 19 ప్రభాతవార్త : నగరి మునిసిపల్ ఛైర్మన్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన ఇ.ఎన్.శ్రీనివాసన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. సోమవారం జరిగిన స్క్రూటినీలో వైసిపికి చెందిన ఛైర్మన్ అభ్యర్థులు బాలకృష్ణ, రమేష్‌రెడ్డి నామినేషన్లు తిరస్కరణకు గురి అయ్యాయి. దాంతో పోటీలో నిలిచిన టిడిపి అభ్యర్థి శ్రీనివాసన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ అధికారులు ఛైర్మన్‌గా ఎన్నికైనట్టు తెలిపారు.

## శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో శ్రీ చెంగాళమ్మ



సూళ్లూరుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాళమాత పరమేశ్వరి దేవి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ చెంగాళ మాతాపరమేశ్వరి దేవి సోమవారం శ్రీ రాజరాజేశ్వరి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చింది. ప్రత్యేక అలంకారానికి నెల్లూరుకు చెందిన మద్దులూరు మురళీకృష్ణమ రాజు, అనిత దంపతులు ఉభయకర్తలుగా ఉన్నారు. యాగ మండపంలో నిర్వహించిన చండీయాగానికి అట్రంబాకం దొరబాబు రెడ్డి, సుహాసిని ఉభయకర్తల వ్యవహరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా లవ్లీ ఈవెంట్స్ నెల్లూరు వారిచే సినీ భక్తి సంగీత విభావరి, శరణ్య గుమ్మిడిపూడి వారిచే భరతనాట్య ప్రదర్శన భక్తులను అలరించాయి. అమ్మవారికి ఆనవాయితీగా సమర్పించే సారెలలో భాగంగా సూళ్లూరుపేట పోలీస్ శాఖ వారు భక్తి పూర్వకంగా సారెను సమర్పించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బి ప్రసన్నలక్ష్మి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## బంగారురథంపై
# మహోన్నతమలయప్ప
### -అశ్వాలుగా రథంలాగిన మహిళా భక్తులు

తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:



స్వయంగా బ్రహ్మదేవుడే దగ్గ రుండి తొమ్మిదిరోజులు నిర్వహించే నవరాత్రిబ్రహ్మోత్స వాలలో సోమవారం ఉదయం దేవదేవుడు భూదేవి శ్రీదేవిసమేత మలయప్ప స్వామి మహోన్నత బంగారు రథంపై భక్తులను కటాక్షించాడు. ఉదయం ఆలయంనుండి ఉభయ దేవేరులతో కలసి మలయప్ప స్వామిని ఆలయంముందుకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగుఅమర్చిన మహోన్న బంగారురథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది.గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రధాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామ సంకీర్తనలు, పలు రకాల భజనల నినాదాలు మిన్నుముట్టాయి. శ్రీహరి గరుఢధ్వజుడై నాలుగు గుర్రాలు పూన్చిన బంగారురథంపై విహరించాడు. తిరుమాఢవీధులలో స్వర్ణరథోత్సవంలో ఎలాంటి అపశృతులు,అవాంఛనీయసంఘటనలు జరగకుండా టిటిడి అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు. ఈ స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, నన్నపనేని సదాశివ రావు, సివిఎస్‌ఓ కెవి మురళీకృష్ణ, టిటిడి సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్‌ఓ నీలిమా తదితరులు పాల్గొనగా మహిళా భక్తులే గుర్రాలుగా స్వయంగా స్వర్ణరథాన్ని లాగి భక్తితో పునీతులయ్యారు.



## తిరుపతి మేయర్ పోటీలో
# టిడిపి, వైసిపి మధ్యే కుస్తీ!
### ఉపసంహరణ తర్వాత పోటీపై స్పష్టత



ప్రభాతవార్త-తిరుపతి:

తొలినుండి ఉత్కంఠగా మారిన తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ పదవి కోసం పోటీలో చివరకు నామినేషన్‌ల పరిశీలన తరువాత పలు పార్టీల అభ్యర్థులు బరిలో ఉన్నా, ప్రధానంగా టిడిపి,వైసిపి అభ్యర్థుల మధ్యే కుస్తీ జరగనుంది. మున్సిపల్ కార్పొరేషన్‌కు దాఖలైన నామినేషన్ల పరిశీలన సోమవారం పూర్తయింది. టిడిపి అభ్యర్థి జె.బి. శ్రీనివాస్, వైసిపి అభ్యర్థి వై. వాసు యాదవ్ నామినేషన్లు అర్హత సాధించాయి. ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రంటిడిపి, వైసిపి మధ్యే సాగనుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.మేయర్ పదవికి టిడిపి తరఫున దాఖలైన మూడు నామినేషన్లు అర్హత సాధించగా, వాటిలో రెండు నామినేషన్లను మంగళవారం ఉపసంహరించుకోనున్నట్లు తెలుస్తోంది. ఇన వైసిపితో బాటు బీఎస్పీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల తరఫున అభ్యర్థులు దాఖలుచేసిన ఒక్కో నామినేషన్ అర్హత సాధించినట్లు సమాచారం. రేపు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత రానుంది.

ఎంతో కీలకమైన ప్రతిష్టాత్మక మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు టిడిపి, వైసిపి అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోటీ జరిగే అవకాశముందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మేయర్ స్థానం ఎవరికి దక్కుతుందనే అంశంపై నగరంలో రాజకీయ ఆసక్తి నెలకొంది.మరోవైపు తిరుపతి నగరపాలక సంస్థలోని 66 కార్పొరేటర్ స్థానాలకు కూటమి తరఫున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటికే కూటమికి చెందిన 20 మంది కార్పొరేటర్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి. వైసిపి అభ్యర్థులు 46 కార్పొరేటర్ స్థానాల్లో మాత్రమే పోటీ పడుతున్నారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత కార్పొరేటర్ స్థానాల్లో పోటీపై మరింత స్పష్టత రానుంది. అయితే మేయర్ పదవికి ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కార్పొరేటర్ స్థానాల్లోని రాజకీయ సమీకరణాలు మేయర్ పోటీపై ఎంతవరకు ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తంగా తిరుపతి మేయర్ పీఠం కోసం టిడిపి, వైసిపి మధ్యే ప్రధాన పోరు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా తిరుపతిలో కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ పడుతున్న సిపిఎం పార్టీకి చెందిన అభ్యర్థులను పరిగణనలోనికి తీసుకోకపోవడం దారుణమని ఆ పార్టీ మండిపడింది. 48, 49 డివిజన్‌లలో సిపిఎంను సున్నాగా చూపడంపై అధికారుల తీరును సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి కే. వేణుగోపాల్ ఖండించారు. 48, 49వ డివిజన్‌లలో పోటీలో ఉన్నప్పటికీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించిన జాబితాలో సిపిఎంకు సున్నా అని పేర్కొనడాన్ని తప్పుబట్టారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అధికారులు ఇంత నిరక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. 48వ డివిజన్‌కు ఎన్. శ్రీనివాసులు, 49వ డివిజన్‌కు ఎం. లక్ష్మి నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూటినీలో వాటిని ఎన్నికల అధికారులు ఆమోదించారు. నామినేషన్లు ఆమోదించిన అధికారులు ప్రకటించే జాబితాలోనే ఇలాంటి పొరపాటు ఎలా చోటుచేసుకుందని ప్రశ్నించారు.

# ఒంటరి మహిళలే టార్గెట్..
## గొలుసు దొంగల అరెస్ట్
### -రూ.57 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం



తిరుపతి,అక్టోబర్ 19 ప్రభాతవార్తప్రతినిధి:

ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని వరుసగా గొలుసుదొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను తిరుపతి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి 57 లక్షల రూపాయలు విలువైన సుమారు 352 గ్రాముల బంగారు ఆభరణాలు ,నేరాలకు ఉపయోగించిన మూడు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన 13 చైన్ స్నాచింగ్ కేసులలో తిరుచానూరు పరిధిలో 8, రామచంద్రాపురం పరిధిలో 4, వడమాలపేట పరిధిలో 1 కేసులో పోలీసులు దర్యాప్తు చేపట్టి ఛేధించారు. పోలీసులకు జిక్కకుండా దొంగలు పదే పదే నెంబర్ ప్లేట్లు మారుస్తూ ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు. చెడు వ్యసనాలకు బానిసై నేరాలకు పాల్పడ్డారు. నిందితులు తిరు పతి జిల్లా ఏర్పేడు మండలం రామాపురంవాసి చల్ల రాజేష్ (26), మాధవమాలకు చెందిన చిట్టత్తూరు పవన్ కళ్యాణ్ అలియాస్ పవన్ (27),రేణిగుంటమండలం వెదల్లచెరువుకు చెందిన బొంద శివరామకృష్ణ అలియాస్ శివ (27), మేకల కిశోర్ (36)లుగా గుర్తించారు. తిరుపతి జిల్లా పరిధిలో ఇటీ వల కాలంలో ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ జరిగిన వరుస చైన్ స్నాచింగ్ కేసులను ఛాలెంజ్‌గా తీసుకుని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు,తిరుపతి జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీలత పర్యవేక్షణలో చంద్రగిరి డిఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో తిరుచానూరు సిఐ సునీల్ కుమార్‌తో బాటు క్రైమ్‌సిబ్బందితో ప్రత్యేక బందాలను ఏర్పాటుచేసి నిందితులను పట్టుకున్నారు. ఒంటరిగా వెళ్ళే మహిళలు వారి ఆభరణాల పట్ల తగు జాగ్ర త్త తీసుకోవాలని, వెంట పడుతున్నట్లు అను మానం వస్తే పోలీస్







## అశ్వవాహనంపై ఆదిపురుషుడు

తిరుమల, అక్టోబర్ 19 ప్రభాతవార్తప్రతినిధి:

ఏడుకొండలవాడి నవరాత్రి బ్రహ్మోత్సవాల ఘట్టంలో చివరివాహనంగా సోమవారంరాత్రి అశ్వవాహనసేవ జరిగింది. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ ,ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఇంద్రునికి ఏనుగుతోబాటు గుర్రం కూడా వాహనంగా వుంది. ఆధ్యాత్మికంగా పరమాత్మే అశ్వం. ఆయనే మన హృదయంలో వుండి ఇంద్రియాల్ని నియమిస్తు న్నాడు. శ్రీహరి శ్రీనివాసుడై ఈ లోకంలో వేంకటాచలం చేరి అటనుండి పద్మావతిదేవిని పెండ్లాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. ఈ గుర్రమే తనకు వివాహ వాతావరణాన్ని కలి ్పంచడంలో ప్రముఖ సాధనమైంది. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు

# ప్రశాంత వాతావరణంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు
### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేటా..




తిరుపతి కలెక్టరేట్ అక్టోబర్ 19 ప్రభాతవార్త :

జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అవసరమైన జిల్లా యంత్రాంగం తరపున చేపట్టాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేటా ఆదేశించారు.సోమవారం విజయవాడ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్లోని మినీ వీసీ హాల్ నుండి ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. మామిళ్ళపల్లి వరప్రసాద్, వ్యయ పరిశీలకులు కే.మహబూబ్ బాషా, జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, డిఆర్‌ఓ జి.నరసింహులు, జెడ్పి డిప్యూటీ సీఈవో రమణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ జిల్లాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ నుండి కౌంటింగ్ వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసి ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం తరపున చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు ఉండాలని అలాగే అకౌంటింగ్ సెంటర్ల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

# చిత్తూరు మేయర్ సీట్ ఇరుపార్టీలకు హీట్
### - మేయర్ అభ్యర్థులుగా బరిలో 'దేశం' నుండి కఠారి హేమలత, వైకాపా నుండి ఆర్.చంద్రశేఖర్‌లు

చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

చిత్తూరు మేయర్ సీటు ఇటు అధికార తెలుగుదేశం పార్టీకి అటు ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల మధ్య హీట్ తెప్పిస్తోంది. చిత్తూరు మేయర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి తెలుగుదేశం పార్టీ తరపున పలువురు పోటీ పడినప్పటికీ తెలుగుదేశం అధిష్టానం దివంగత మేయర్ కఠారి అనురాధ, కఠారి మోహన్ కుటుంబసభ్యురాలు మాజీ మేయర్ కఠారి హేమలతను ఎంపిక చేయగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున క్రిమినల్ లాయర్, మాజీ డిప్యుటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్‌లను ఎంపిక చేసింది. ప్రస్తుతం ఇరు పార్టీల నుండి మేయర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కఠారి హేమలత, ఆర్.చంద్రశేఖర్‌లు ఇది వరకు డివిజన్ల నుండి కార్పొరేటర్లుగా 2 వేల ఓటర్లు ఎన్నుకుంటే ప్రస్తుతం మేయర్ పదవికి ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతుండటంతో కార్పొరేషన్ పరిధిలోని ఓటర్లు అందరు ఓటింగ్‌లో పాల్గొనాల్సి వుండటంతో ఎన్నికలు హోరా హోరీగా జరుగనున్నాయి. రాష్ట్రంలో గత మూడేళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆ పార్టీ అధిష్టానం భావిస్తుండగా, ఈ మూడేళ్ళలో ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆశించి



ఎన్నికల బరిలో విజయం తమను వరిస్తుందని ముందడుగు వేస్తోంది. మరోవైపు చిత్తూరు మేయర్ అభ్యర్థిత్వం కోసం తెలుగుదేశం పార్టీ నుండి పలువురు ఆశించినప్పటికీ పార్టీ అధిష్టానం మాజీ మేయర్ కఠారి హేమలత వైపు మొగ్గు చూపి ఆమెను ఎంపిక చేసింది. తెలుగుదేశం పార్టీ తరపున మేయర్ అభ్యర్థులుగా పోటీ చేయడానికి కాజూరు బాలాజీ, మాజీ ఎమ్మెల్యే సికె బాబు సతీమణి సికె లావణ్య, నళిని తిరుకుమరన్‌లు పోటీ పడ్డారు. మేయర్ అభ్యర్థిగా బలిజ సామాజిక వర్గానికి చెందిన వారినే ఎంపిక చేయాలని బలిజ సంక్షేమ సంఘ నాయకులు బహిరంగంగా డిమాండ్ చేశారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే సికె బాబు సతీమణి సికె లావణ్యబాబుకు అభ్యర్థిత్వం కేటాయిస్తే తాము పని చేయమని బలిజ సంక్షేమ సంఘ నాయకులు బహిరంగంగా తెలుగుదేశం పార్టీకి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీలో మేయర్ అభ్యర్థిత్వం ఆశించిన కాజూరు బాలాజీని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు సర్దుబాటు చేసి మేయర్ అభ్యర్థి కఠారి హేమలత నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేలా చేశారు. మరోవైపు మేయర్ అభ్యర్థిత్వం బీసీ జనరల్‌కే కేటాయించడంతో వైకాపా నుండి మాజీ డిప్యుటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, వైకాపా నాయకులు జ్ఞాన జగదీష్‌లు ఆశించారు. అయితే చిత్తూరులో క్రిమినల్ లాయర్‌గా ఆర్.చంద్రశేఖర్‌కు మంచి పేరు వుండటంతో పాటు చిత్తూరు నగర పరిధిలో మంచి అనుచర గణం వుండటం, ఆర్థికంగా ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేయడంతో పార్టీ అధిష్టానం ఆర్.చంద్రశేఖర్ అభ్యర్థిత్వం వైపు మొగ్గు చూపింది. వైకాపా నేతలు సైతం కలసికట్టుగా మేయర్ అభ్యర్థి ఆర్.చంద్రశేఖర్ గెలుపుకు పని చేయడానికి సంసిద్ధంగా వున్నారు. ఈ పరిస్థితుల్లో చిత్తూరు మున్సిపల్ ఎన్నికలు చిత్తూరులో ఒక్కసారిగా హీట్‌ను పెంచాయి. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు విజేత అవుతారనేది కాలం నిర్ణయించాల్సి వుంది.



# మేం అనుకుని ఉంటే నామినేషన్లు వేసేవారా భరత్



- ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్
- ఐదేళ్ల నాటి అరాచకాలు మరిచారా.. సహనాన్ని పరీక్షించొద్దు !!
- దేశం నేతలపై దాడులు చేస్తారా..? అభివృద్ధిని ప్రజలకు వివరి ంచే ఓట్లు అడుగుతాం !!

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ శ్రేణులు తలచుకుని ఉంటే వైకాపా శ్రేణులు నామినేషన్లు దాఖలు చేసేవారా భరత్ అంటూ అని ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రశ్నించారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లో కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్, మాజీ మంత్రి పెద్దిరెడ్డితో కలిసి కుప్పంలో అరాచకాలు సృష్టించారన్నారు. ప్రస్తుత మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు అమరనాథ్‌రెడ్డి, పులివర్తి నానిలతో పాటు తెలుగు మహిళలపై సైతం దాడులు చేయలేదా అని ప్రశ్నించారు. సోమవారం కూడా వైకాపా శ్రేణులు తమ పార్టీ పార్టీ నేతలను రెచ్చగొట్టి వారిపై దాడులకు దిగి గాయపరిచారని అయితే తామే వైకాపా శ్రేణులపై దాడులు చేసినట్లు ఎమ్మెల్సీ భరత్ పేర్కొనడం హాస్యాస్పదం అన్నారు. సిఎం చంద్రబాబునాయుడు తమకు క్రమశిక్షణ నేర్పించారన్నారు. కుప్పంలో అరాచకాలు సృష్టించాలని చూస్తే ఊరుకునేది లేదని తమ సహనాన్ని పరీక్షించవద్దన్నారు. నామినేషన్ల సందర్భంగా మూడు రోజులపాటు తమ శ్రేణులు ఎక్కడా వైకాపా శ్రేణుల్ని అడ్డుకోలేదని వైకాపా వారు పెళ్లికి వెళ్లి వచ్చినట్లు వెళ్లారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు సైతం కుప్పంలో సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారన్నారు. కుప్పంలో 32వార్డులతో పాటు ఛైర్మన్ స్థానం గెలిచి సిఎం చంద్రబాబుకు కానుకగా అందిస్తామన్నారు. 2029లో కూడా కూటమి ప్రభుత్వందే అధికారం అన్నారు. కుప్పంలో వైకాపా అభ్యర్థి విజయ్‌ను తమ పార్టీ వారు కిడ్నాప్ చేశారని వైకాపా నేతలు పేర్కొనడం దారుణం అన్నారు. అతనే తాను సొంత పనిపై బయటకు వెళ్లినట్లు పేర్కొన్నాడన్నారు. మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి రాజ్ కుమార్ మాట్లాడుతూ 2021 మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పుంగనూరుకు చెందిన ఐదువందలమంది వచ్చి తన తల్లిని దూషించి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. తనపై ఏకంగా 18కేసులు పెట్టి చిత్రహింసలకు గురిచేశారన్నారు. కుప్పంలో గొడవలు సృష్టించి ఎమ్మెల్సీ భరత్ శ్రీరంగనీతులు చెప్పడం భావ్యం కాదన్నారు. కుప్పంలో దేశం శ్రేణుల్ని రెచ్చగొడితే ఊరుకునేది లేదన్నారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం,పికెఎం ఉడాఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు,మాజీ ఎంపిపి డాక్టర్ వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బివి ఎం శివశంకర్ రాజీనామా



పలమనేరు. అక్టోబర్ 19. ప్రభాత వార్త :

పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి బివిఎం శివశంకర్ రాజీనామా చేశా రు. సోమవారం ఈ మేరకు విలేకరుల సమావే శంలో ప్రకటించారు. తా ను కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశానని గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా కూడా పలమనేరు నియోజకవర్గం నుండి పోటీ చేశానని తెలిపారు అయితే తనకు పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు ఇవ్వలేదని బావిలో కప్పల మిగిలిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పురోగమిస్తోందని. రాష్ట్రంలోనూ చంద్రబాబు నాయకత్వం లో అఖండ పురోభివృద్ధి సాధిస్తోందని తెలిపారు. ఇక పలమనేరు నియోజకవర్గం కూడా ఎమ్మెల్యే అమరనాథరెడ్డి నేత్రత్వం లో ఎన్నో సంక్షేమ పథకాలు. అభివృద్ధి పనులతో దూసుకు పోతోందని వివరించారు. ఈ పరిస్థితిలో తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి కూటమి ప్రభుత్వానికి మద్దతుగా ఉంటానని తెలిపారు.

## గణనాధుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిలు

కాణిపాకం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీసీడీ శేఖర్, జె.వై.లక్ష్మణరావులు సోమవారం వేర్వేరుగా కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారి వెంట ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు,రవి, స్థానిక ఎస్సై నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు....



రైల్వే కోడూరు రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

రైల్వే కోడూరు మండలంలోని ఎస్ ఉప్పరపల్లె గ్రామంలో శ్రీ దుర్గా మాత అమ్మవారి ఉత్సవాలకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు రైల్వేకోడూరు వైసిపి సీనియర్ నేత స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ధ్వజారెడ్డి మరియు రైల్వే కోడూర్ ఉప సర్పంచ్ తోట శివ సాయి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వ్రతంలో ఉన్నవారు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించడం ఎంతో శుభ పరిణామనే అదే విధంగా ఎంతో నిష్టతో అమ్మవారికి చేసే పూజల్లో ఫలితం ఉంటుందని వారు అన్నారు. గ్రామస్తులు తమను ఆహ్వానించడం ఎంతో సంతోషమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆనాల చంగల్రెడ్డి, హరికృష్ణ రెడ్డి, దార్ల చంద్రశేఖర్, ఆర్వి రమణ, గోపి, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, అనంతరాజుపేట మైనారిటీ నాయకులు షఫీ, లక్ష్మీపతి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు పెడుతున్నారు

ముద్దా బాబుల్ రెడ్డి



రైల్వేకోడూరు అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

రాజకీయంగా ఎదుర్కొనే సత్తా ఉంటే ప్రజాక్షేత్రంలో తలపడి గెలవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు ముద్దా బాబుల్ రెడ్డి అన్నారు. కోడూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పూర్తయిన రహదారి పనులపై వివాదాలు సృష్టిస్తూ తమపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని ఆరోపించారు. తమ తప్పును నిరూపిస్తే తాను, తన కుటుంబం రాజకీయాల నుంచి తప్పుకుంటామని సవాల్ విసిరారు.వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, సీనియర్ నాయకుడి పట్ల కనీస మానవత్వం లేకుండా అర్ధరాత్రి అరెస్టులు చేయించడం దారుణమని విమర్శించారు. ఈ సమావేశంలో రామిరెడ్డి ధ్వజారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, రత్నమ్మ, సుబ్బరామరాజు తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సీపీఎం రెండు వార్డులకు పోటీ

పుత్తూరురూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పుత్తూరు మున్సిపాలిటీలోని 15వ వార్డుకు ఆ పార్టీ ప్రాంతీయ కార్యదర్శి, జిల్లా కమిటీసభ్యులు కామ్రేడ్ ఆర్.వెంకటేష్, 24వ వార్డుకు ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎస్.సుజాత నామినేష్లు సీపీఎం పార్టీ తరపున వేసినట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి జనార్ధన్ తెలిపారు. నామినేషన్ల చివరి దినం ఆదివారం పుత్తూరు పట్టణంలో పోలీసులు అత్యంత పకడ్బందీగా నిర్వహించిన బందోబస్తు మధ్య సీపీఎం పార్టీ అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని ఆయన తెలియజేశారు. పట్టణ ప్రజలు సీపీఎం, సీపీఐ పార్టీ అభ్యర్థులను ఆదరించి అఖండ విజయంతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా సీనియర్ నాయకులు బాలసుబ్రహ్మణ్యం, సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్, కేవీబీ పురం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు, నారాయణవనం మండల కార్యదర్శి ముని, పుత్తూరు పట్టణ సీపీఎం నాయకులు విజయ్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివకుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నేత కిడ్నాప్ అయ్యాడని పుకార్లు

- తననెవరూ కిడ్నాప్ చేయలేదని వీడియో !!



కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఛైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వైకాపా నేత బత్తలపల్లి విజయ్‌కుమార్ కిడ్నాప్ అయ్యాడని పుకార్లతో పాటు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వైరల్ అయ్యాయి. అయితే కొంత సేపటికే విజయ్‌కుమార్ సెల్ఫీ వీడియో వదిలారు. సోషియల్ మీడియాలో తాను కిడ్నాప్ అయినట్లు ఓ వీడియో వైరల్ అవుతోందని అలాంటిది ఏమీ జరగలేదన్నారు. తానేదో వేరేపనిగా బయటకు వచ్చానని గంట అరగంటలో కుప్పం వస్తానని పేర్కొన్నారు.

## జడ్పీటిసి రేసులో కనకమ్మ వెంకటేష్

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



కుప్పం మండల జడ్పీటిసి రేసులో గరిగచీనేపల్లికి చెందిన మాజీ ఎంపిటిసి వి.కనకమ్మ వెంకటేష్ రేసులో ఉన్నారు. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న తాము పార్టీ అభివృద్ధికి కృషి చేశామన్నారు. గతంలో ఎంపిటిసిగా సైతం ఎన్నికై పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించామన్నారు. సిఎం చంద్రబాబునాయుడు తమకు ఈ దఫా కుప్పం జడ్పీటిసిగా అవకాశం కల్పించాలని కోరినట్లు చెప్పారు.

## ఘనంగా సోమవారోత్సవాలు

రామకుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

స్థానిక శ్రీవల్లీదేవసేన సుబ్రమణ్యస్వామి ఆలయంలో సోమవారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ సమీపంలోని శ్రీ వెంకటేశ్వరాలయం, శ్రీ శనేశ్వరాలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, నక్షత్రవనంలో ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు కలిగిన భక్తులు కావడులు చెల్లించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం జరిపారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



కాణిపాకం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు సోమవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు కాణిపాకం దేవస్థానం పాలకమండలి సభ్యుడు ఊట్ల నాగరాజులునాయుడు తనయుడు పూతలపట్టు మండలం పోటుకనుమకు చెందిన శ్యామసుందర్‌రావు అనే భక్తుడు నిత్యాన్నదాన పథకంకు 1,00,111 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## నిర్మల చారిటబుల్ ట్రస్ట్‌చే పేదలకు బట్టలు పంపిణీ



కాణిపాకం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ఐరాల మండలం చిగరపల్లె గ్రామంలోని నిర్మల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పేదలకు ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు. చిగరలపల్లె గ్రామానికి చెందిన డాక్టర్ మాసిలామణి తన తల్లి దండ్రులు దివంగత కాలయ్య, చిన్నక్కల జ్ఞాపకార్థం నిర్మల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ మేరకు స్త్రీలకు చీరలు, జాకెట్లు, పురుషులకు పంచెలు, టవల్‌లు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ మాజిలామణి,కాణిపాకం ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్‌పర్సన్ శివశంకరి, చిన్నస్వామి, రాసేంద్రన్, మోహన్‌బాబు, జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

నమ్మక ద్రోహి శివశంకర్ : డిసిసి అధ్యక్షుడు రమేష్

వైకాపా వీడి 'దేశం'లో చేరిక



గుడిపాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కమ్మతిమ్మపల్లి గ్రామంకు చెందిన ప్రేమ్‌కుమార్ అతని అనుచరులు సోమవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ గత మూడేళ్ళుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వ తీరుకు ఆకర్షితులై తాము వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలో కూటమి పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు విజయం కోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు, మాజీ ఎంపిపి అనిల్‌కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, క్లస్టర్ ఇన్‌ఛార్జీ శరత్‌బాబు, నాయకులు శింబు, చల్లా, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## ముగిసిన మున్సిపల్ నామినేషన్ల పరిశీలన

- ఛైర్మన్‌కు 9 నామినేషన్లు..కౌన్సిలర్ల స్థానాలకు 184 నామినేషన్లు ఆమోదం !!
- తిరస్కరణకు గురైన నామినేషన్లు 17 !!



కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కుప్పం పురపాలక సంఘం ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సోమవారం ముగిసింది. రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులురాజు, ఎఆర్వో, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావుల పర్యవేక్షణలో మున్సిపల్ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాల్లో వార్డుల వారీగా అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను అధికారులు పరిశీలించారు. 32వార్డులకు సంబంధించి 197 మంది అభ్యర్థుల నామినేషన్లు ఉండగా వాటిలో సక్రమంగా లేని 13 నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. 184 నామినేషన్లకు ఆమోదం తెలిపారు. ఇందులో తెలుగుదేశం పార్టీ 79, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 73, జనసేన 12, స్వతంత్ర అభ్యర్థులు 18, భారతీయ జనతా పార్టీ తరపున 2 నామినేషన్లు ఆమోదం పొందాయి. ఇక మున్సిపల్ ఛైర్మన్ స్థానంకు అభ్యర్థులనుంచి 13 నామినేషన్లు ఉండగా వాటిలో 4నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. 9నామినేషన్లను ఆమోదించారు. వీటిలో తెలుగుదేశం పార్టీ 3, వైకాపా 4, కాంగ్రెస్1, బిఎస్పీ 1 నామినేషన్ ఉన్నాయి. ఛైర్మన్ స్థానంకు తెదేపా తరపున ఎస్.రాజ్‌కుమార్, డాక్టర్ వెంకటేష్, ఎస్.బాబు, వైకాపా తరపున నాగరాజు, బత్తలపల్లి విజయ్‌కుమార్, మురుగన్, మమత , కాంగ్రెస్ తరపున పళని, బిఎస్పీ తరపున సి. గణేష్ నామినేషన్ పత్రాలు ఆమోదం పొందాయి. కాగా ఈనెల 21వతేది మధ్యాహ్నం 3గంటల దాకా నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఆపై ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులను ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటిస్తారు.

## దేశంనేతల్ని పరామర్శించిన ప్రభుత్వవిప్



కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలో సోమవారం జరిగిన గొడవల్లో గాయపడ్డ తెదేపా నేతలు బాబునాయుడు, నాగభూషణంను ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పరామర్శించారు. కుప్పం ఏరియా ఆస్పత్రికి చేరుకుని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నామినేషన్ల పరిశీలన సందర్భంగా తమ పార్టీ శ్రేణుల్ని వైకాపా శ్రేణులు నామినేషన్లు వేశాం ఏం పీక్కున్నారురా అంటూ రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసి దాడులు చేసారన్నారు. ఈ తరహా దాడులకు వైకాపా తెగబడితే తమ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

## రేపటినుంచి ఎంపిటిసి..జడ్పీటిసి నామినేషన్లు

శాంతిపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

శాంతిపురం మండల కార్యాలయం వద్ద ఈనెల 21-23 తేదీల్లో ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఆర్వో రబ్బాని, ఎఆర్వో ఎపిఆర్‌కుమార్ తెలిపారు. ఈనెల 24న నామినేషన్ల పరిశీలన, 27న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే వారికి ఈనెల 21న మఠం జూనియర్ కాలేజ్‌లో శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు 'దేశం'కు శ్రీరామరక్ష

- జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగరెడ్డి



చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ గత మూడేళ్ళుగా ప్రజల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి శ్రీరామరక్ష అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగరెడ్డి అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్, ఎంపిటిసీ, జడ్పీటిసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ప్రభుత్వం పక్కా ఏర్పాట్లను చేపట్టిందన్నారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అధికార తెలుగుదేశం పార్టీ అభ్యర్థులతో పాటు ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు సైతం భారీగా నామినేషన్లు దాఖలు చేశారన్నారు. మున్సిపల్ ఎన్నికల తరహాలోనే జడ్పీటిసీ, ఎంపిటిసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుటుందన్నారు. జిల్లాలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు కుప్పం, పలమనేరు, నగరి మున్సిపాల్టీలకు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యిందని, ఇక నామినేషన్ల పరిశీలన అనంతరం ప్రచారాలు, ఎన్నికల పోలింగ్ జరిగి ఫలితాలు వెల్లడి కానున్నాయన్నారు. అలాగే జిల్లాలో బుధవారం నుండి జడ్పీటిసీ, ఎంపిటిసీ ఎన్నికల నామినేషన్ల దాఖలు కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు. జడ్పీటిసీ, ఎంపిటిసీ ఎన్నికల ఫలితాలు వెల్లడి అయిన అనంతరం జిల్లాలో 3 దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్నికల వేళ...గొడవలకు స్వస్తి పలకాలి

**- స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి**



వాకాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన తరుణంలో రాజకీయ కక్షలు, పరస్పర రెచ్చగొట్టే చర్యలకు తావివ్వకూడదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి అన్నారు. ఎన్నికల్లో గెలుపోటములను సహజంగా స్వీకరించాలని, వ్యక్తిగత విభేదాలతో గ్రామాల్లో అశాంతికి కారణం కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే పరిస్థితులు తీవ్రంగా మారే అవకాశం ఉందని వైకాపా నాయకులను హెచ్చరించారు. మండల కేంద్రంలోని వాకాడు షాదీ మంజిల్‌లో సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని సీనియర్ వైకాపా నాయకుడు కొడవలూరు భక్తవత్సలరెడ్డి పలు ప్రాంతాల్లో గొడవలకు దారితీసేలా నాయకులతో చర్చలు జరుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆరోపించారు. ఇలాంటి రాజకీయాలకు స్వస్తి పలికి, తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో తమపై హత్యాయత్నం కేసు నమోదు కావడంతో ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. భార్యాపిల్లలు ఉన్న కుటుంబాలమని, రాజకీయాల పేరుతో వ్యక్తిగత కక్షలకు దిగడం వల్ల కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఎవరికి కేటాయించిన ప్రాంతాల్లో వారు ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలని కోరారు.

**- ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలి**

రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవంతో వ్యవహరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. తమ హెచ్చరికలను పట్టించుకోకుండా గొడవలకు పాల్పడితే భవిష్యత్తులో పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయకులతో ప్రత్యేక చర్చలు



వాకాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: త్వరలో జరగబోతున్న సెగ్మెంటు, సర్పంచుల అభ్యర్థుల విషయమై గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మండల టిడిపి కమిటీ నాయకులతో ప్రత్యేక చర్చలు జరిపారు. సోమవారం మండల కేంద్రమైన వాకాడు షాదీ మంజిల్‌లో మండల టిడిపి కమిటీ నాయకులతో ప్రత్యేక సమావేశం ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక టిడిపి నేతలతో పంచాయతీ పరంగా, సెగ్మెంట్ పరంగా నాయకులతో చర్చించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు మండలంలోని తెలుగుదేశం పార్టీ అన్ని పంచాయతీలలో గాని, సెగ్మెంట్లో గాని గెలుపొందాల్సిన అవసరం ఉందని, ఆ క్రమంలోని భాగంగా సెగ్మెంట్లో ముగ్గురిని ప్రతిపాదించి ఆ ముగ్గురిలో ఒకరిని గుర్తించి పార్టీ ఆదేశాల మేరకు పోటీలో నిలబడడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సర్పంచిలో కూడా ప్రత్యేక అభ్యర్థుల ఎన్నికల కూడా అనేక కోణాలు ఆలోచించి నిలబెడతామన్నారు. అదృష్టాన్ని సూచనల మేరకు పోటీలో నిలబడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## రేపటి నుండి ఎంపీటీసీ ,జడ్పీటీసీలకు నామినేషన్ల స్వీకరణ

బాలాయపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త : ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని ఎంపీడీవో దాసరి నారాయణ తెలిపారు. ఈ నెల 24వ తేదీ నామినేషన్ల పరిశీలన, 25వ తేదీ తిరస్కరించిన నామినేషన్లకు అప్పీలు 26వ తేదీ పరిష్కరణ చేస్తారని చెప్పారు. 27వ తేదీ సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్ ఉపసంహరణ, పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని వివరించారు. నవంబర్ మూడో తేదీ ఉదయం ఏడు గంటల నుండి సాయంకాలం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 5వ తేదీ ఓట్ల లెక్కింపు ఉంటుంది అని వివరించారు.

## చేనిగుంట ఎంపీటీసీ కూటమి అభ్యర్థిగా కోటీశ్వర్‌రెడ్డి



తడ,అక్టోబర్ 19 ప్రభాతవార్త: తడమండలం చేనిగుంట ఎంపీటీసీ కూటమి అభ్యర్థిగా అండగుండాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పర్వతరెడ్డి కోటీశ్వర్‌రెడ్డి ఎంపికయ్యారు. కూటమి నాయకులు ప్రజల ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేసేందుకు సంసిద్ధమయ్యారు. పర్వతరెడ్డి కోటీశ్వర్‌రెడ్డి రాజకీయంగా అనుభవం ఎన్నో ఏళ్లగా ఉన్నప్పటికీ ప్రత్యక్ష రాజకీయాల్లో మొట్టమొదటి సారిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ఎంపీటీసీ అభ్యర్థిగా ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించుకుంటే కూటమి ప్రభుత్వం సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని చేనిగుంట అండగుండాల ప్రజలు అభివృద్ధికి ఓటు వేసి గెలిపించాలని పర్వతరెడ్డి కోటీశ్వర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## నామినేషన్ల పరిశీలన పూర్తి



వెంకటగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మున్సిపాలిటీలోనే చైర్పర్సన్, 36 వార్డులకు అభ్యర్థులు వేసిన నామినేషన్ పత్రాలను లను పరిశీలించారు. నామినేషన్ పత్రాల పరిశీలన సందర్భంగా అభ్యర్థులు పార్టీలకు సంబంధించిన బి ఫామ్ అందజేశారు. రెండే సెట్లు వేసిన వారు పరిశీలన అనంతరం ఉపసంహరించుకున్నా మున్సిపాలిటీలో నామినేషన్ పత్రాల పరిశీలన కార్యక్రమం పూర్తయినట్లు కమిషనర్ ఈగ కిరణ్ తెలిపారు. 20వ తేదీ దసరా పండుగ అయిన నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఉంటుందని కమిషనర్ చెప్పారు. ఉపసంహరించుకొని అభ్యర్థులు 21వ తేదీ లోపల ఉపసంహరించుకోవాలని చెప్పారు.

## అల్లర్లకు పాల్పడితే పీడీ యాక్ట్

**- సిఐ మురళీకృష్ణ హెచ్చరిక**



సూళ్లూరుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త: ఎన్నికల సందర్భంగా ఎవరైనా అల్లర్లకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే వారిపై పీడియాక్ట్ పెట్టడం జరుగుతుందని స్థానిక సీఐ ఎం మురళీకృష్ణ హెచ్చరించారు. సోమవారం పట్టణ పరిధిలోని కోళ్లమిట్ట ప్రాంతంలో రౌడీలకు సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, నాయుడుపేట డిఎస్పి జి.చెంచుబాబు ఆధ్వర్యంలో ఎన్నికల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రౌడీ షీటర్ల కదలికపై ప్రత్యేకంగా నిఘా ఉంచామని చెప్పారు. ప్రజలు ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకార అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు గంటా అజయ్ కుమార్, కొండప్ప నాయుడు, జీవి చౌదరి పోలీసు సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

# ఎన్నికల బందోబస్తులో పోలీసులు...ట్రాఫిక్ చిత్తడిలో శ్రీకాళహస్తి పట్టణం

**-పండగల సమయంలో కూడా పర్యవేక్షణ ప్రశ్నార్థకం -పట్టణంలోని బస్సులు అనుమతి లేకుండా, బైపాస్‌రోడులో మినీ బస్టాఫ్‌లు ఏర్పాటు చేయాలి**



శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ కట్టడి ప్రశ్నార్థకంగా మారింది. ఇటు పాలకులు కానీ పోలీసులు కానీ పట్టించుకోవటం లేదు. పండగలు,ప్రత్యేక రోజుల్లో కూడా పోలీసుల పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మారింది. పెండ్లిమండపం వద్ద ఓ కానిస్టేబుల్ తప్ప మరే కూడలిలోనూ పోలీసుల జాడ తెలియలేదు. ఉన్న పోలీసులందరూ ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణకు పరిమితం కాగా పండగ సమయంలో నాలుగుమాడావీధులు కిట కిట లాడాయి. ముఖ్యంగా జయరామారావు వీధి, బజారువీధి, తేరువీధుల్లో గంటల తరబడి ట్రాఫిక్ స్థంభించి పోతుంది. అయితే పట్టించుకునే దిక్కులేదు.

**పరిమితికి మించి ఆటోలు: విచ్చల విడిగా ఆర్‌టిసి బస్సులు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ట్రాపిక్‌ను క్రమబద్దీకరించుటకు ఎందుకో పాలకులు కానీ పోలీసులు పట్టించుకోవటం లేదు.పట్టణంలోనికి ఆర్టీసీ బస్సులతో పాటుగా, అంచనాలకు మించి ఆటోలు శ్రీకాళహస్తిలో ఉన్నాయి. పట్టణంలోనే కాకుండా చుట్టపక్కల గ్రామాల నుంచి షేర్ ఆటోలు సంచరిస్తున్నాయి.ఇక ఆర్‌టిసి బస్సులు విచ్చల విడిగా సంచరిస్తున్నాయి. ఇక ఆటోలు ఖాళీగా తిరుగుతున్నాయి. ఆటోలు నడిపే వారికి ట్రాఫిక్ నిబంధనలు తెలియవు. అడ్డదిడ్డంగా మలుపులు తిప్పుతుంటారు. దాంతో వెనుక వచ్చే వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఆటోలను కంట్రోల్ చేయటంలో ఎందుకో పోలీసులు మీన మేషాలు లెక్కించుకుంటున్నారు. ముఖ్యంగా జయరామారావువీధిలోకి బేరివారి మండపం నుంచి ఎదురుగా వస్తున్నారు. దాంతో ఇక్కడ ఇరుకు రోడ్లపై ఎదురుగా ఆటోలు రావటంతో ట్రాపిక్ స్థంభించి పోతుంది. బేరివారి మండపం వద్ద బోర్డు పెట్టేసి పోలీసులు చేతులు దులుపుకుంటున్నారు. ఇక్కడ ఓ కానిస్టేబుల్ ఉన్నా ఆటోలను కంట్రోల్ చేయలేక పోతున్నారు. ఎన్ని సార్లు ట్రాపిక్ స్థంభించి పోతున్నా పట్టించుకోవటం లేదు.ముఖ్యంగా గత వారం రోజులుగా పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక పట్టణంలోని ఆర్‌టిసి బస్సులు సంచారంతో ట్రాఫిక్‌కు అంతరాయం కల్గుతుంది.

**ఎంఎల్‌ఏ మినీ బస్టాండ్‌ల ప్రతిపాదనలు ఏమయ్యాయి?**

శ్రీకాళహస్తి శాసనసభ్యునికి అవగాహన ఉంది. అంతేకాక ఆర్‌టిసి బస్టాండును ఊరు బయటకు పంపాలనే ఆలోచన ఉంది. గతంలో కూడా శాసనసభ్యుడు పలుమార్లు బస్టాండును బసవయ్యపాళెం వద్దకు మార్చుటకు ప్రతిపాదించారు. ఇక తిరుపతి నుంచి వచ్చే బస్సులను పానగల్‌లోని సీడ్స్ కార్పొరేషన్ వద్దనే ఆపుకోవాలి. తమిళనాడులా చిన్న బస్‌స్టాప్‌లను ఏర్పాటు చేసి ట్రాపిక్ క్రమబద్దీకరణకు సహకరించాలి. ఇక ఆటోల సంచారానికి సమయం ప్రకటించాలి. ఖాళీగా ఉండే ఆటోలు పట్టణంలో సంచరించకుండా పోలీసులు ప్రకటించాలి. అడ్డదిడ్డంగా ట్రాపిక్‌లో పార్కింగ్‌లపై దృష్టి సారించాల్సి ఉంది. గతంలో ద్విచక్ర వాహనాలు పరిమితంగా ఉండేవి. కానీ నేడు ఇంటికి నాలుగు ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. దాంతో ట్రాఫిక్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తిలోని కూడలి ప్రాంతాల్లో పోలీసుల్లేక వన్‌వే ట్రాఫిక్‌కు వ్యతిరేకంగా పలుకుబడి కల్గిన వారు అడ్డంగా ప్రవేశిస్తున్నారు. దాంతో గంటల తరబడి ట్రాఫిక్ స్థంభించిపోతుంది. కృష్ణారెడ్డి మండపం,పెండ్లి మండపం ముఖ్యంగా బిక్షాల గాలిగోపురం బేరివారి మండపం వద్ద తప్పని సరిగా పోలీసులుంటూ క్రమబద్దికరిస్తే కొంత మెరుగ్గా ఉంటుంది.శ్రీకాళహస్తి డివైయస్‌పి, సిఐలు విధులకు కొత్త కాబట్టి ఓసారి సమీక్షించి చర్యలు తతీసుకోవాల్సి ఉంది.

## "చక్రస్నానమహోత్సవానికి" ఏర్పాట్లు

**-పుష్కరిణి చుట్టూ పటిష్టభద్రత**



తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి: ఎన్నోవేల పవిత్రపుణ్యతీర్థాలతో కలుస్తున్న శ్రీనివాసుడి పుష్కరిణిలో బ్రహ్మోత్సవాల చివరగా చక్రస్నాన మహోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి టిటిడి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నేటి ఉదయం 6గంటలనుండి 9గంటలవరకు జరిగే ఈ మహోత్సవానికి ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని వున్న పుష్కరిణి సిద్ధమైంది. ఎంతో పవిత్రమైన చక్రస్నానమహోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసినట్లు టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. సోమవారం ఉదయం పవిత్రస్నానాలకు భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు,తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. టిటిడి అధికారలు,విజిలెన్స్, పోలీసులు సమన్వయంచేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఉదయం స్నపనతిరుమంజనం అనంతరం స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానం రోజంతా చేసుకోవచ్చని తెలిపారు. రోజంతా భక్తులు పుణ్యస్నానాలు చేయవచ్చని, సంయమనం పాటించి పుష్కారిణిలో స్నానం చేయాలని ఆయన కోరారు.

## మహిషాసురమర్ధిని దేవిగా గంగమ్మ



తిరుపతి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: తాతయ్య గుంట గంగమ్మ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం మహిషాసురమర్ధినిగా దర్శనమిచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్,ఈఓ ఎ. జయకుమార్ దర్శనం సౌకర్యాలు కల్పించారు.

## పూల రథంపై దుర్గాదేవి అలంకరణలో ఎల్లమ్మ

**అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రి మహోత్సవాలు**



చంద్రగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:పూల రథంపై దుర్గాదేవి అలంకరణలో శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారు భక్తులకు దర్శన మిచ్చారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలు దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పాలక మండలి, ఈఓ మమత పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమ వారం రాత్రి 7 గంటలకు ఆలయ అర్చకులు అమ్మవారి ఉత్సవమూర్తిని వాహన మండపానికి వేంచేపు చేశారు. ఆలయ పూజారి సూరి స్వామి వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో దుర్గాదేవిగా విశేష అలంకరణ గావించి పూల రథంపై అధిష్టింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి, దాతలు, గ్రామస్థులు, ఓంశక్తి భక్తులు పాల్గొన్నారు.

## 36 వార్డులకు 184 నామినేషన్లు... 19వ వార్డు టిడిపికి ఏకగ్రీవం



పుత్తూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త : పుత్తూరు మునిసిపల్ ఎన్నికల్లో సోమవారం జరిగిన నామినేషన్ల స్క్రూటినీ అనంతరం 36 వార్డులకు కౌన్సిలర్ అభ్యర్థులకు సంబంధించి 184 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు ప్రకటించారు. మొత్తం 268 నామినేషన్లు దాఖలవగా స్క్రూటినీలో 84 నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించగా, 184 మంది నామినేషన్లను ఆమోదించారు. అలాగే చైర్మన్ పదవికి ఆరు నామినేషన్లు దాఖలవగా స్క్రూటినీలో ఆరు నామినేషన్లను అధికారులు అంగీకరించారు. 19వ వార్డుకు సంబంధించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కవిత కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అధికారులు ప్రకటించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## శ్రీ పార్వతీ దేవికి శ్రీ మోహిని దేవి అలంకారం



సూళ్లూరుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ పార్వతి దేవి సోమవారం మోహిని దేవి అలంకారం చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక అలంకారానికి మాకినేని మురళీకృష్ణ, మోహిని దంపతులు ఉభయ కర్తలుగా ఉన్నారు. సాయంత్రం అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన పూజను నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ తాటిపర్తి ఆదినారాయణ రెడ్డి,ప్రధాన అర్చకులు పేటేటి సునీల్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## అంగరంగ వైభవంగా అమ్మణ్ణి కి పోలీసుల సారె

సూళ్లూరుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాళమాతా పరమేశ్వరి దేవస్థానంలో



నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల భాగంగా ఆనవాయితీగా సారెలను సమర్పిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సూళ్లూరుపేట పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సారెను అమ్మవారికి భక్తి పూర్వకంగా సమర్పించారు. పోలీస్ స్టేషన్ వద్ద నుంచి బయలుదేరి కాలినడకన శ్రీ చెంగాలమ్మ దేవస్థానం వరకు మేళ తాళలతో బాణసంచా వేడుకలతో సారెను దేవస్థానానికి తీసుకుని వచ్చారు. దేవస్థానానికి వచ్చిన పోలీసుల బృందానికి ఆలయ మర్యాదలతో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బి ప్రసన్న లక్ష్మి, అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుమూరు సుధాకర్ రెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డిఎస్పిజి చెంచు బాబు, సిఐ ఎం మురళీకృష్ణ, ఎస్సైలుజి అజయ్‌కుమార్, కొండప నాయుడు, సుబ్రమణ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ నామినేషన్లన్నీ సక్రమమే

సూళ్లూరుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త: సూళ్లూరుపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి దాఖలు



అయిన చైర్మన్ అభ్యర్థుల నామినేషన్లన్నీ ఉన్నాయని వార్డు సభ్యులకు సంబంధించి రెండు నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం అధికారులు వివిధ పార్టీల అభ్యర్థులు నడుమ ఆరు కేంద్రాలలో నామినేషన్లు పరిశీలించారు. చైర్మన్ పదవికి 10 నామినేషన్లు దాఖలు కాగా ఇవన్నీ సక్రమంగా ఉన్నాయని తేల్చారు. అలాగే వార్డులకు సంబంధించి 1 62 నామినేషన్లు దాఖలు కాగా వీటిలో రెండు నామినేషన్లు తిరస్కరించారు. మంగళవారం ఉపసంహరణ తర్వాత బరిలో ఉండే అభ్యర్థులు ఎవరో తేలనుంది.

## బ్రహ్మోత్సవాలలో జీరో నేరాలు

**-కష్టపడిన ప్రతి ఒక్కరి సేవలు అమోఘం-జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**



తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో పోలీసు అధికారులు, సిబ్బందితోబాటు టిటిడి విజిలెన్స్ సిబ్బంది సేవలతో ఒక్కనేరం కూడా జరగకుండా పనిచేయగలిగామని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు తెలిపారు. బ్రహ్మోత్సవాలు ముగింపుదశకు చేరుకోవడంతో ఎనిమిదిరోజులు ప్రశాంత వాతావరణంలో చిన్న సంఘటనలు జరగకుండా చూడగలిగారు. జీరో క్రైమ్ నమోదుకావడం పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరుకు నిదర్శనం.బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు అదనంగా వెయ్యిమంది సిబ్బంది భద్రతలో నిమగ్నమయ్యారు. పోలీసుశాఖకు టిటిడి అధికారులు అందించిన సేవలు మరచిపోలేమన్నారు. గరుడసేవరోజుతోబాటు మళ్ళీ రెండురోజులు స్వామివారి వాహనసేవలకు జోరువానలోనూ అప్పగించిన విధులను బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహించి విజయవంతం చేశామన్నారు. అన్ని విధాలా ప్రశాంతంగా ముగియడంపట్ల సహకరించిన టిటిడి,జిల్లాయంత్రాంగం, మీడియాకు ఎస్పీ సుబ్బరాయుడుకృతజ్ఞతలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో శివయ్య సన్నిధిలో ఆయుధ పూజలు



శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం నవరాత్రి దసరా మహోత్సవాల సందర్భంగా ఆయుధ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల తాకిడి అధికంగా ఉంది. అలాగే దసరా ఉత్సవాల్లో నవమి సందర్భంగా మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో ఆలయం కిట కిట లాడింది. ఆలయంలో దసరా మహోత్సవాల్లో భాగంగా నవమి సందర్భంగా ఆయుధ పూజలు నిర్వహించటం ఆనవాయితి. సోమవారం ఆకాశ వినాయకుని ఆలయం వద్ద స్వామి అమ్మవార్లకు అలంకరించే అలంకరణ సామగ్రికి పూజలు ఏర్పాటు చేసారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా అభిషేక గురుకుల్ సురేష్‌గురుకుల్ పూజలు నిర్వహించారు. హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులురాజుచే సంకల్పం చేయించి పూజలు జరిపారు.తరువాత అలంకారం జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, వెంకటస్వామి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు,కిషోర్‌లు పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా అలంకారంలో మరగదాంభిగా



కాణిపాకం, అక్టోబర్ 19 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు సోమవారం మరగదాంభిగా అమ్మవారు శ్రీదుర్గాదేవిగా అలంకృతులై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈనెల 11 నుండి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఈమేరకు సోమవారం అమ్మవారికి దుర్గాదేవి అలంకారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈమేరకు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.తిరిగి రాత్రి అలంకరించిన అమ్మవారిని ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగుకే పరిమితం చెయ్యొద్దు..!



## ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు వర్తింప చేయండి.!
## పుంగనూరు డిపో మేనేజర్ స్పందనపై కృతజ్ఞతలు

**చంద్రగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

చంద్రగిరి మీదుగా బస్సులు నడపడం కేవలం పల్లె వెలుగు సర్వీసులకే పరిమితం చెయ్యొద్దంటూ ప్రయాణికులు సూచిస్తున్నారు. "ఉచిత ప్రయాణం స్త్రీశక్తి బస్సులు మాకొద్దు" వార్త కథనంపై పుంగనూరు డిపో మేనేజర్ స ్పందించారు. వార్త పత్రికలో సోమవారం వచ్చిన కథనం మేరకు పల్లె వెలుగు సర్వీసులన్నీ చంద్రగిరి మీదుగానే వెళ్ళాలని ఆయన పుంగనూరు డిపో డ్రైవర్లు, కండక్టర్లకు మెసేజ్ చేశారు. ఇందులో ఆయన పల్లె వెలుగు సర్వీసులను స్పష్టంగా పేర్కొంటూ సర్వీసులను గమనించడానికి టిటిఐకి తెలియజేసినట్లు గుర్తు చేశారు. ఇకపై చంద్రగిరి వెళ్ళకుండా బైపాస్‌పై వెళ్ళినట్లు ఫిర్యాదు వచ్చినా, టిటిఐ కేసులు వ్రాసినా సంస్థాగతంగా చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. అయితే ఈ స్పందనపై ప్రయాణికులు మరింత స్పష్టంగా పుంగనూరు డిపోకు చెందిన 5 ఎక్స్‌ప్రెస్‌లను సైతం చంద్రగిరి మీదుగా నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా తిరుమలకు నడుపుతున్న 8 సర్వీసులను రద్దు చేసి యధావిధిగా తిరుపతి-చంద్రగిరి మీదుగా-పుంగనూరు నడపాలని కోరుతున్నారు. తద్వారా సర్వీసులు పెరిగే కొద్దీ ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని అంటున్నారు. అంతే కాకుండా కొన్ని సర్వీసులపై అధిక భారం (ఓవర్ లోడ్ ప్రభావం) పడకుండా నియంత్రించవచ్చని సూచిస్తున్నారు. ముఖ్యంగా చంద్రగిరి తిరుపతి మధ్యన గల స్పీడ్ బ్రేకర్ల కారణంగానే ఆర్టీసి బస్సులు బైపాస్ బాట పడుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్‌టిసి అధికారులు, ఆర్‌టిఓ అధికారులు, హైవే అధికారులు సమావేశమై అవసరం లేనిచోట స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని కోరుతున్నారు. దీని వలన డ్రైవర్లకు, ప్రయాణికులకు సమయం కలిసి రావడంతో పాటు తాము చేరుకోవలసిన గమ్యస్థానాలకు త్వరితగతిన చేరుకోవచ్చంటున్నారు. పుంగనూరు డిపో మేనేజర్ స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ, తిరుపతి, చిత్తూరు డిపో అధికారులు స్పందించగలిగితే ప్రయాణికులకు ఆశించిన ప్రయోజనం లభించగలదని భావిస్తున్నారు.

## మూతపడ్డ మరుగుదొడ్లు.. తప్పని ఇక్కట్లు.!!

**చిట్వేలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**




చిట్వేలి సచివాలయము, కార్యాలయాల సముదాయంలో, గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన మరుగుదొడ్లు మూత పడడంతో ప్రయాణికులు, సమీప వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లెట్రిన్ గుంతలు నిండడంతో వాటిని పూర్తిస్థాయిలో మూసివేసినట్లు సమీప నివాసకులు తెలిపారు. కాగా సుదూర ప్రాంతం నుంచి ప్రయాణం చేసి అత్యవసరంలో మూత్ర,మల విసర్జన కోసం వెళ్లవలసినప్పుడు తీవ్ర ఇబ్బంది ఎదురవుతున్నదని ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో వైసిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో పలుమార్లు వాటిని బాగు చేయడం, అందుబాటులోకి తేవడం జరిగింది. కాగా ప్రస్తుతం పంచాయతీ కాలపరిమితి ముగియడంతో ప్రత్యేక అధికారి లేక మండల అభివృద్ధి అధికారి చొరవ చూపి సమీప వ్యాపారులకు, ఇటు ప్రయాణికులకు, కార్యాలయాలకు వచ్చే బాధితులకు ప్రతినిత్యం అవసరమైన మరుగుదొడ్లను సత్వరమే బాగు చేసి అందుబాటులోకి తేవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పెట్టుబడుల్లేక డీలా పడుతున్న వైసిపి
### ముఖం చాటుతున్న ఆశావహులు

**శ్రీకాళహస్తి అక్టోబర్ 19 ప్రభాతవార్త**



ఎన్నికలంటే ఆషామాషి కాదు. మంది మార్బాలంతో పాటు నేటి పరిస్థితి పెట్టుబడి పెట్టాలి. మరి పెట్టుబడి పెడితే మళ్ళీ ఎలా సంపాదిం చాలి? అనే సందిగ్ధంలో వైకాపా ఆశావహులు కొట్టు మిట్టాడు తున్నారు. సోమవారం నుంచి నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకకుర అభ్యర్థులెవరన్నది ఖరారు కాలేదు. అధికార పార్టీలో పార్టీ టిక్కెట్లు కోసం పోటీలు పడుతుండగా ప్రతిపక్షంలో అభ్యర్థుల్లేక తిప్పలు పడుతున్నారు. ఎన్నికలకు పెట్టుబడి పెట్టాలి. ఈ మొత్తం ఎవరు ఇస్తారు? పార్టీ అధిష్టానం మాత్రం పెదవి విప్పలేదని తెలిసింది. ఇక స్థానిక నాయకుడు కూడా పోటీకి సమాయత్తం చేస్తున్న వారికి ఎలాంటి హామీ ఇవ్వటం లేదు. అయితే రాబోయేది తమ ప్రభుత్వమే అని అప్పుడు సంపాదించుకోవచ్చునని ఇస్తున్న భరోసా పోటీ చేసే వారిలో ఉత్సాహాన్ని, ధైర్యం నింపటం లేదని చర్చించుకకుంటున్నారు. అంతేకాక సగం సీట్లు మహిళలకు కకేటాయించారు. దాంతో అభ్యర్థులు కూడా కరువయ్యారు. ఒక్క ఏర్పేడు మండలంలో మాత్రం అభ్యర్థిని ఖరారు చేసుకున్నట్లు సమాచారం. ఎన్నికల ప్రకటనకు ముందు పోటీకి ఉత్సాహం చూపిన వారు కకూడా మాజీ ఎంఎల్ఏకు ముఖం చాటేస్తున్నారని ఆయన ఫోన్లు కూడా తీయటం లేదని చర్చించుకుంటున్నారు. ఇక మండలంలోని నాయకులు తాము సగం పెట్టుబడి పెడతాము. మిగలిన సగం మాజీ శాసనసభ్యుడు ఇస్తే సై అంటున్నారు. కానీ మాజీ పెదవి విప్పటం లేదని చర్చించుకుంటున్నారు.

**అభ్యర్థుల వేట :**

వైకాపా పార్టీ అధికారంలో ఉన్నపుడు సంపాదించుకున్న వారు నేడు కనబడటం లేదు. ప్రభుత్వం, అధికారం ఉన్నపుడు ఎంపిటిసిలు, సర్పంచ్‌లను పక్కన పెట్టి అంతా తామై మండలాల్లో పెత్తనం చెలాయించిన వారు నేడు కనుమరుగయ్యారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లో పరిస్థితి దయనీయంగా మారింది. ఏర్పేడులో చక్రం తిప్పిన నాయకుడు నేడు సైలెంట్‌గా మారారు. పోటీలకు పెట్టుబడి పెట్టి తాము యాచకులుగా మారాలా? అన్నట్లు ముఖం చాటేస్తున్నారు. అంతేకాక పార్టీ కార్యాలయంలో మండలాలకు సంబంధించిన ఇన్‌చార్జిలంటూ బోర్డులు పెట్టుకున్న వారు నేడు పార్టీ కార్యాలయంలో కనబడటం లేదు. మాజీ శాసనసభ్యుడు మాత్రం కసరత్తు చేసుకుంటున్నారు. అయితే పోటీకే కాదు. కనీసం నామినేషన్ వేయటానికి కకూడా ఎవరూ ముందుకు రావటం లేదని తెలిసింది. ఇక నాయకులు కూడా గతంలో పేరుకు మాత్రమే పదవి పెత్తనమంతా కార్యాలయంలోని పిఏలదే సాగిందని నొచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితిలో పార్టీ అధిష్టానం ఏమో ఏక గ్రీవాలు కాకూడదంటూ హెచ్చరిస్తూకాణీ విదిల్చకపోగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పంచాయతీల్లో పోటీలకే అభ్యర్థుల్లేక వెంపర్లాడుతున్నారు. ఆర్థిక భరోసా ఇస్తే తప్ప ఎవరూ రంగంలో దిగే ఆలోచనలో లేదు. దాంతో ఈ ఎన్నికల్లో కూటమి గెలుపు నల్లేరుమీదనడకే అంటున్నారు. మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి.

## ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ
### - రేపటి నుండి నామినేషన్లు స్వీకరణ

చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: జిల్లాలో 27 జడ్పీటిసీ, 370 ఎంపిటిసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యింది. జడ్పీటిసీ, ఎంపిటిసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల్లోపు సంబంధిత ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు సమర్పించాల్సి వుంటుంది. ఈ సమయాల్లో ఎన్నికల అధికారులు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. 24వ తేదీ దాఖలైన నామినేషన్ల పరిశీలన కార్యక్రమంను ఎన్నికల అధికారులు నిర్వహిస్తారు. 25వ తేదీ నామినేషన్ ఫారాల్లో ఎద్దైనా తప్పులు జరిగి అధికారులు తిరస్కరించిన నామినేషన్లపై అప్పీలు చేసుకోవచ్చును. 26వ తేదీ ఎన్నికల అధికారి తిరస్కరణకు గురైన నామినేషన్లపై తుది నిర్ణయం తీసుకుంటారు. 27వ తేదీ నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చును. 27వ తేదీ సాయంత్రం ఎన్నికల అధికారి ఎన్నికల పోటీలో వున్న జడ్పీటిసీ, ఎంపిటిసీ అభ్యర్థుల పేర్లను నోటీసు బోర్డులో ప్రకటిస్తారు. నవంబర్ 3వ తేదీ జడ్పీటిసీ, ఎంపిటిసీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 4వ తేదీ ఎన్నికల అధికారి అనుమతితో అవసరమైన స్థానాల్లో రీపోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 5వ తేదీ జడ్పీటిసీ, ఎంపిటిసీ అభ్యర్థుల ఓట్లను లెక్కించి గెలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారి ధృవీకరణ పత్రాలు జారీ చేస్తారు.

## మహిషాసురమర్దిని అలంకారంలో శ్రీశక్తి చాముండేశ్వరీ దేవి

- ఎల్ఎస్ నగర్‌లో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
- పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం. సుగుణమ్మ, సీఆర్ రాజన్

**తిరుపతి రూరల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):**



తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట రోడ్డులోని ఎల్ఎస్ నగర్ కాలనీలో వెలసిన శ్రీశక్తి చాముండేశ్వరీ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు ఆదివారం అమ్మవారిని శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఎం. సుగుణమ్మ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి వారికి, ఉభయదాతలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం అమ్మవారి కండువాలు, శాలువాలు, చిత్రపటాలు అందజేశారు. పురోహితులు దిలీప్ దాస్ స్వామి, కార్తీక్ స్వాములు ఆశీర్వచనాలు అందించారు. ఉత్సవ నిర్వహణకు ఉభయదాతలుగా వ్యవహరించిన ఎన్. శాంతమ్మ, కృష్ణారెడ్డి, సి. సరళ, మోహన్‌రెడ్డి, జె. నాగరత్నమ్మ, కె. హేమాద్రి అమ్మవారిని దర్శించుకుని పూజల్లో, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## బాల త్రిపుర సుందరిగా వాసవి మాత

**చిట్వేలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**





శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు సోమవారం పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి అమ్మవారు దుర్గాదేవిగా, చిట్వేలిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పలు రకాల సుగంధభరిత పుష్పాలు, పట్టు విశేష ఆభరణాలతో అమ్మవార్లను సుందరంగా అలంకరించారు. దుర్గాదేవి అలంకారం దుష్టశక్తులపై దైవశక్తి విజయానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుంది. బాల త్రిపుర సుందరి రూపం బాల్యంలోని పవిత్రత, జ్ఞానం, సౌందర్యం, శక్తికి ప్రతిరూపంగా భక్తులు భావిస్తారు. అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

## స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**నింద్ర, అక్టోబరు 19 ప్రభాతవార్త :**

స్థానిక ఎన్నికలు యంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లుగా డియల్‌డిఓ, ఆరోఓ యస్. విజయరావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆరోఓ యస్. విజయరావు మాట్లాడుతూ ఈనెల 21వతేదిన ఎన్నికల రిజర్వేషన్లుతో కూడిన అధికారిక ప్రకటన జారీ చేస్తారు. ఈనెల 21, 22, 23వతేదిన ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు. 24వతేది స్ర్కూట్నీ ఉదయం 8గంటల నుంచి జరుగుతుందని, ఇందులో స్ర్కూట్నిలో తప్పులు జరిగిందని నమోదు కాబడివున్నట్లుయితే వాటిపై 25వతేదిన ఆర్డీఓకి అప్పీలు చేసుకొవచ్చునని, వీటిపై 26వతేదిన అప్పిల్‌పై విచారణ చేస్తారు. 27వతేదిన ఉదయం 8గంట నుంచి సాయంత్రం 3గంటల వరకు నామినేషన్ విత్‌డ్రా చేసుకొవచ్చునని తెలిపారు. అదే రోజు పోటిదారుల తుది జాబితా ప్రకటిస్తారు. నవంబరు 3వతేదిన యంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ఉదయం 7గంట నుంచి సాయంత్రం 5గంట వరకు పోలింగు జరుగుతుందని తెలిపారు. నవంబరు 5వతేదిన కౌటింగు జరుగుతుందని అన్నారు.

# తిరుపతి డివిజన్

## సత్యవేడు టీడీపీలో ఎంపీపీ పంచాయతీ..!

మాజీ, ప్రస్తుత మండల అధ్యక్షుల మధ్య ఆధిపత్య పోరు...?

వైసీపీ నుంచి వచ్చిన నేతకు ఎంపీపీ పదవి ఇస్తారనే ప్రచారం

తెలుగు తమ్ముళ్ళలో అసంతృప్తి

**సత్యవేడు, అక్టోబరు 19 ప్రభాతవార్త:**

సత్యవేడు మండల తెలుగుదేశం పార్టీలోఎంపీపీ పదవి వ్యవహారం రోజు రోజుకు వేడెక్కుతోంది. మాజీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రస్తుత మండల అధ్యక్షుడు శివకుమార్ నాయుడు మధ్య ఎంపీపీ పదవిని దక్కించుకునే విషయంలో పోటీ నెలకొన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ ఇద్దరి మధ్య నెలకొన్న ఆధిపత్యపోరు ఇప్పుడు జిల్లా స్థాయి నాయకుల వద్దకు చేరినట్టు తెలుగు తమ్ముళ్లు పేర్కొంటున్నారు.

**ఎంపీపీపదవిపై ఎవరికి దక్కేను..?**

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకుసమయం సమీపిస్తున్న నేపథ్యంలో సత్యవేడు మండలంలో ఎంపీపీ పదవి ఎవరికి దక్కుతుందనే అంశం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మాజీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి పార్టీ కో-ఆర్డినేటర్ అండదండలు ఉన్నాయని, ప్రస్తుత మండల అధ్యక్షుడు శివకుమార్ నాయుడుకు పార్టీ అధిష్టానం ఆశీస్సులు ఉన్నాయని ఆయా వర్గాల్లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతల మధ్య పోటీ పార్టీ పెద్దలకు తలనొప్పిగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చివరకు అధిష్టానం ఎవరికి అవకాశం కల్పిస్తుందోనని తెలుగు తమ్ముళ్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వైసీపీ నుంచి వచ్చిన నేతకు అవకాశం ఇస్తారా..? ఇదిలా ఉండగా వైసీపీకి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యురాలుకి టీడీపీ తరపున ఎంపీపీ పదవి కట్టబెట్టే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారంపై పార్టీ నాయకత్వం నుంచి అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఇదే జరిగితే పార్టీ కోసం ఏళ్ళ తరబడి పనిచేసిన సీనియర్‌నాయకుల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు తెలుగు తమ్ముళ్ళలో వ్యక్తమవుతున్నాయి.

**సీనియర్లలో అసంతృప్తి..?**

పార్టీ కష్ట కాలంలో పని చేసిన మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతరులకు పదవులు కట్టబెడితే సహించేదిలేదని కొందరు పార్టీ శ్రేణులు బహిరంగంగానే చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కొందరు సీనియర్‌నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉండాలనే ఆలోచనలో ఉన్నట్లు స్థానికంగా ప్రచారం సాగుతోంది. ఎంపీపీ పదవి కేటాయింపులో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం సత్యవేడు టీడీపీలో ఐక్యతను నిలబెడుతుందా...? లేక అంతర్గత విబేధాలను మరింత పెంచుతుందా...? అనేది వేచి చూడాలి. పదవుల పెంపకంలో పార్టీ కోసం పనిచేసిన వారికి న్యాయం జరుగుతుందా..? లేక కొత్త వివాదాలకు తెరలేస్తుందా..? అన్నది ఇప్పుడు సత్యవేడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## త్రిపుర భైరవ దేవి అలంకరణలో మరకతశక్తి కాళిమాత

**రామచంద్రాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠంలో సోమవారం త్రిపుర భైరవ దేవి అలంకరణలో మరకతశక్తి కాళిమాత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద మహాభారతి స్వామి ఆధ్వర్యంలో మంత్ర మహేశ్వరి రమ్యానందభారతి అమ్మవారికి విశేష పంచామృత అభిషేకం నిర్వహించారు. నూతన పట్టు వస్త్రాలు వివిధ రకాల సుగంధభరిత పుష్పాలతో విశేష అలంకరణ గావించి, హోమాలు, పూర్ణాహుతి సమర్పించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్త్రీమూర్తులకు సువాసినీ పూజ నిర్వహించారు. సాయంత్రం కళాకారులచే నిర్వహించిన గానకచ్చేరి భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో దేశవిదేశాల నుండి హాజరైన భక్తులకు ఆశీస్సులు అందజేశారు.

## మహిషాసురమర్ధిని అలంకరణలో ఏకవీర దేవి



**రామచంద్రాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

సూరావారిపల్లి సమీపంలోని సురభి గోసంరక్షణశాలలో సోమవారం మహిషాసురమర్ధిని అలంకరణలో ఏకవీర దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర ్భంగా ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ అమ్మవారికి వివిధ రకాల సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన పట్టువస్త్రాలు, వివిధ రకాల సుగంధభరిత పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ధునిపూజ గోపూజ, దుర్గామాత కరుణాకటాక్షాల కోసం మహామంగళహారతులిచ్చారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

## పిల్లల భవిష్యత్తుకు తల్లులే మార్గదర్శకులు

ప్రముఖ సైకాలజిస్ట్ ఎన్.బి.సుధాకర్ రెడ్డి



**రామచంద్రాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

పిల్లల భవిష్యత్తుకు తల్లులే మార్గదర్శకులని ప్రముఖ సైకాలజిస్ట్ ఎన్.బి.సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయలచెరువు కట్ట క్రింద వున్న శ్రీఆంజనేయస్వామి కళ్యాణ మండపం నందు రాస్ పొదుపు సంఘాల సభ్యులకు కుటుంబ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ప్రశాంతమైన, సానుకూల వాతావరణాన్ని నెలకొల్పడం ద్వారా అనేక సమస్యలను అధిగమించవచ్చన్నారు. కుటుంబంలో ఆరోగ్యంగా ఆనందంగా వుండాలంటే మహిళలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. మహిళలు కుటుంబాన్ని చక్కదిద్దడమే కాకుండా కుటుంబ సభ్యుల అభివృద్ధికి దిశానిర్ధేశం చేయగలిగితే ప్రతి ఇల్లు విజయాలకు పునాధిగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల డైరెక్టర్ వి.నాగరాజు, రాస్ సిబ్బంది నాగేశ్వర రావు, గురుప్రసాద్, రేవతి, మంజునాథ్, క్లస్టర్ లీడర్లు అనురాధ, చెంచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మంగళంలో వైసీపీ నుంచి టీడీపీలోకి యువత

- ఎమ్మెల్యే పులివర్తి నాని సమక్షంలో టీడీపీలో చేరిక



**తిరుపతి రూరల్, అక్టోబర్ 19 ప్రభాత వార్త:** ఉమ్మడి మంగళం పంచాయతీలో వైసీపీకి చెందిన 30 మంది యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పులివర్తి నాని వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన పట్ల ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీలోని అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అశ్వక్రీడల్లో తిరుపతి ఎన్‌సిసి క్యాడెట్ల పతకాల జోరు



## తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం, రజతం, కాంస్య పతకాలతో సత్తా

**తిరుపతి విద్య, అక్టోబర్ 19 ప్రభాత వార్త**

తిరుపతి ఎన్‌సిసి క్యాడెట్లు అశ్వక్రీడల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించారు. హైదరాబాద్‌లో అక్టోబర్ 16 నుంచి 18 వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అశ్వక్రీడా ఛాంపియన్‌షిప్‌లో 2(ఎ) ఆర్ అండ్ వీ రెజిమెంట్ ఎన్‌సిసి, తిరుపతి యూనిట్‌కు చెందిన క్యాడెట్లు ఆకట్టుకునే ప్రదర్శన కనబరిచారు. తెలంగాణ అశ్వక్రీడా సమాఖ్య సహకారంతో హైదరాబాద్ పోలో అండ్ రైడింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో పతకాలు సాధించి యూనిట్‌కు గుర్తింపు తీసుకొచ్చారు. క్యాడెట్ కె. తిరుమల్ యంగ్ రైడర్ విభాగంలో స్వర్ణ పతకం సాధించి తన నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఇదే విభాగంలో క్యాడెట్ ఎన్. పుండరీకాక్ష కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. మరో క్యాడెట్ మురళి కూడా పోటీల్లో ప్రతిభ కనబరిచి హైలీ కమండెడ్ డిస్టింక్షన్‌తో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నారు. ఓపెన్ షో జంపింగ్ విభాగంలోనూ తిరుపతి క్యాడెట్లు విజయాలు నమోదు చేశారు. కె. తిరుమల్ రజత పతకం సాధించగా, ఎన్. పుండరీకాక్ష కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. దీంతో రెండు విభాగాల్లోనూ తిరుపతి క్యాడెట్లు తమ ప్రతిభను చాటినట్లయింది. అశ్వక్రీడల్లో విజయాలు సాధించాలంటే గుర్రంపై పట్టు, సమయస్ఫూర్తి, ఏకాగ్రత, ధైర్యం, శారీరక దృఢత్వంతో పాటు నిరంతర సాధన అవసరం. పోటీల సమయంలో గుర్రం కదలికలను అర్థం చేసుకుంటూ అడ్డంకులను అధిగమించడం రైడర్ల నైపుణ్యానికి పరీక్షగా నిలుస్తుంది. ఇలాంటి పోటీల్లో పతకాలు సాధించడం క్యాడెట్ల శిక్షణ, పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తోంది. ఎన్‌సిసి శిక్షణలో భాగంగా అశ్వక్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ప్రవర్తన పెంపొందించేందుకు అవకాశం కలుగుతుంది. 2(ఎ) ఆర్ అండ్ వీ రెజిమెంట్ ఎన్‌సిసి యూనిట్ అందిస్తున్న శిక్షణకు ఈ ఫలితాలు గుర్తింపుగా నిలిచాయి. తిరుపతి క్యాడెట్లు రాష్ట్రస్థాయి పోటీల్లో సాధించిన విజయాలు యూనిట్‌తో పాటు ఎన్‌సిసి సంస్థకు గర్వకారణంగా మారాయి.

# శ్రీకాళహస్తి డివిజన్

## సిద్ధాధాత్రిగా జ్ఞానమ్మ,దుర్గాదేవి ఆలంకారంలో దుర్గమ్మ




శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అలాగే అనుబంధ ఆలయమైన కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయం, ముత్యాలమ్మ, ఏడుగంగమ్మల ఆలయాల్లో సోమవారం మహర్నవమి సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకాలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అమ్మవారికి సిద్ధాదాత్రి ఆలంకారాన్ని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు తీర్చి దిద్దారు. ఉభయదారులు బియస్‌పి సీతారామారావు సోదరులు హాజరు కాగా ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనకాచలంపై వెలసిన అమ్మవారి అభిషేకాల్లో ఉభయదారులు జైబాలాజి ఎలక్ట్రికల్స్ అధినేత జన అనంతనాయుడు కుటుంబసభ్యుల హాజరు కాగా ఉత్సవాన్ని నిర్వహించారు. నవమి సందర్భంగా కనకాచలంపై వెలసిన అమ్మవారు బెజవాడ కనకదుర్గమ్మ ఆలయానికి మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు మొక్కులు తీర్చుకొనుటకు వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా పొంగళ్లు పెట్టుకోవటానికి ప్రత్యేక షెడ్డును నిర్మించారు. అలాగే శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఇక్కడ వచ్చే భక్తుల సౌకర్యార్థం వైద్యశిబిరాన్ని కూడా ఏర్పాటు చేసారు. వచ్చిన భక్తులు క్యూలైన్లలో ఇబ్బంది పడకుండా గాలి వెలుతురు వచ్చే విధంగా ఏర్పాట్లు చేసారు. భక్తులకు మంచినీటి సదుపాయంతో పాటు ఉచిత ప్రసాదాలను కూడా అందించారు. కాగా ముత్యాలమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఇక్కడ మధ్యాహ్నం భక్తులకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ఇక్కడ ఆలయ చైర్మెన్ బూడిదవాకం రేణుకమ్మ సారథ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## భక్తి పారవశ్యంలో అర్ధనారీశ్వర ఆలయం



తొట్టంబేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలోని బైపాస్ రోడ్డులో వెలసిన శ్రీ అర్ధనారీశ్వర స్వామి దేవస్థానం భక్తి భావంతో నిండిపోయింది. అంగరంగ వైభవంగా జరిగిన అభిషేక కార్యక్రమాలు, పూజలు, అన్నదానంతో ఆలయ ప్రాంగణమంతా శివ నామస్మరణతో మార్మోగింది. భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి స్వామివారి దర్శనంతో పునీతులయ్యారు. ఉదయం నుండే ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. దేవస్థాన పూజారి మణికంఠ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయి. పూజా కార్యక్రమాల తీరు చూసి భక్తులు మణికంఠ స్వామిని ప్రత్యేకంగా అభినందించారు. అభిషేక అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా సాగింది. సుమారు 500 మందికి పైగా భక్తులు ఈ అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ చైర్మన్ సునీత నేతృత్వంలో భక్తులు గోవిందు, మురళి, శివప్రకాష్, రాజారెడ్డి, వెంకటమ్మ, రమేష్, వెంకటాచలపతి తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తిలోని భక్తులందరికీ ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయిందని భక్తులు చెబుతున్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల... నేడు అఖిలపక్ష సమావేశం



తొట్టంబేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల సంఘం, తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ 2026 రెండవ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 19 నుండి అమలులోకి వచ్చింది. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం సర్క్యులర్ విడుదల చేసింది. ఎన్నికల నిర్వహణపై అఖిలపక్ష సమావేశం అక్టోబర్ 20వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో పి.సురేంద్రనాథ్ తెలిపారు. తొట్టంబేడు మండలంలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## గంగాభవాని అమ్మవారిని దర్శించుకున్న పవిత్రమ్మ



శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని వాడ వాడల్లో వవెలసిన అమ్మవార్ల ఆలయాల వద్ద దసరా మహోత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం నవమి సందర్భంగా ఆలయాలు కిట కిట లాడాయి. బియ్యపు పవిత్రారెడ్డి తన సహచరులతో కలసి జయ రామారావువీధిలో వెలసిన గంగా భవాని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారికి సారె అందించారు. ఆమెతో పాటు విజయలక్ష్మీ, పెరుమాళ్ చౌదరి, ధనలక్ష్మీ, సోము, పఠాన్ ఫరీద్, బావాజి, శరవణ కుమార్, శివకుమార్, యాదవ్, జుంలేషా, ఆరీఫ్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో నిబంధనలను పక్కాగా అమలు

### జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి డా.ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికలు–2026లో భాగంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు (ఆర్వో), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏ ఆర్ ఓ) ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, విధులను బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు, జిల్లా జెడ్పీ సీఈఓ శోభన్ బాబులతో కలసి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనల పుస్తకాన్ని పూర్తిగా, శ్రద్ధగా చదివి, అందులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ వంటి అంశాల్లో నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సందేహాలు తలెత్తినా ఉన్నతాధికారులను సంప్రదించి స్పష్టత పొందాలని, నిబంధనలపై అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు. తమ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణతో పాటు ఎన్నికల ప్రక్రియలోని ముఖ్యమైన ఘట్టాలను నిబంధనల ప్రకారం వీడియో గ్రాఫీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలను నిర్దేశిత నిబంధనలు, గడువులకు అనుగుణంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ, రిజర్వుడ్ స్థానాల అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, ఫారమ్‌బి సమర్పణ, అఫిడవిట్లు, డిపాజిట్లు, ఓటరు అర్హతల పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో అభ్యర్థి, ప్రతిపాదకుడు, మరో వ్యక్తికి మాత్రమే అనుమతి ఉండే నిబంధనను పాటించాలని, రిజర్వుడ్ స్థానాల అభ్యర్థుల కుల ధృవీకరణ పత్రాలు, డిక్లరేషన్లను నిబంధనల ప్రకారం పరిశీలించాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఫారమ్‌బి ని నిర్దేశిత గడువులోపు సమర్పించేలా చూడాలని, నామినేషన్ల పరిశీలన రోజున సాయంత్రం 5 గంటలలోపు సమర్పణకు సంబంధించిన నిబంధనలను అనుసరించాలని సూచించారు.

## అభ్యర్థుల వేటలో నాయకులు...ఎన్నికల ఏర్పాట్లులో అధికారులు



శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లో ఎన్నికల సందడి చోటు చేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల వేడి జోరందుకుంది. అభ్యర్థుల వేటలో రాజకీయ నాయకులు సతమతమౌతుండగా ఎన్నికల ఏర్పాట్లులో అధికారులు పరుగులు తీస్తున్నారు. శ్రీకాళహస్తి మండలం జడ్‌పిటిసి ఎస్‌సి కాగా ఏర్పేడు జనరల్ మహిళకు కేటాయించారు. ఇక మండలాధ్యపదవులు శ్రీకాళహస్తి జనరల్ కాగా ఏర్పేడు బిసిమహిళలకు కేటాయించారు. దాంతో అభ్యర్థుల వేటలో రాజకీయ పార్టీల నాయకులు సతమతమౌతున్నారు. ముఖ్య ంగా అధికార తెలుగుదేశం పార్టీలో పోటీలు తీవ్రంగా ఉంది. దాంతో నాయకునికి తలనొప్పిగా మారింది. ఆశావహులు అధిక సంఖ్యలో ఉన్నాయి. అయితే రిజర్వేషన్ల మాయాజాలంతో ఆశావహుల ఆశలు ఆవిరయ్యాయి. దాంతో నాయకుడు బుజ్జగింపుల్లో సతమతమౌతున్నాడు. అశావహులు తీవ్ర నిరాశ నిస్ప్రహాల్లో ఉన్నారు. అధికార పార్టీలో నాయకునిపై వత్తిడి పెరగగా ప్రతిపక్షంలో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**ఏర్పాట్లులో అధికారులు:**
శ్రీకాళహస్తి, ఏర్పేడు మండల పరిషత్ కార్యాలయాల్లో అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. సోమవారం ఉదయం నుంచి మండల పరిషత్ కార్యాలయాల్లో అధికారులు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేపట్టారు. ఎంపిటిసి, జడ్‌పిటిసి నామినేషన్ల స్వీకరణ ఈ నెల 21 నుంచి 23 వరకు జరగనుంది. 24న నామినేషన్ల పరిశీలన 25 స్క్రూటని, 26 అప్పీలు పరిష్కారం, 27న నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు మధ్యాహ్నం అభ్యర్థుల తుది జాబితా ప్రకటించనున్నారు. 3న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఏర్పాట్లను సోమవారం పోలీసు అధికారులు పరిశీలించారు. శ్రీకాళహస్తి డివైయస్‌పి పావని, సిఐలు ఇబ్రహీం, టూటౌన్ సిఐ నాగరాజు, ఎస్ఐ జ్యోతి తొట్టంబేడు ఎస్ఐ బాలకృష్ణ, బలరాం, బుచ్చినాయుడు కండ్రిగ ఎస్ఐ హరిప్రసాద్ వారి సిబ్బంది పరిశీలించారు.

**ఎంపిటిసిల స్థానాలు ఇవే:**
శ్రీకాళహస్తి మండలంలోని ఎంపిటిసి స్థానాలు అక్కుర్తి, అమ్మపాళెం, జి.వెంకటా పురం, చల్లపాళెం, ఎగువవీధి, గోవిందరావుపల్లి, గుంటకిందపల్లి, కలవగుంట, కాపుగున్నేరి, కోదండరామాపురం, ముచ్చివోలు, ఓబులాయి పల్లి, పోలి, వాగవీడు, వేడాం ఎంపిటిసి స్థానాలుగా ఉన్నాయి. ఏర్పేడు మండలంలో పల్లం, పంగూరు, ఆమందూరు, ఏర్పేడు, బందారుపల్లి, కోబాక, ముసలిపేడు, కందాడు, మడిబాక, చెల్లూరు, గుడిమల్లం పాపానాయుడుపేట, మర్రిమంద, వికృతమాల, పాతవీరాపురం అంజిమేడులున్నాయి. తొట్టంబేడు మండలంలో ఎంపిటిసి స్థానాలు, బోనుపల్లి, చిట్టత్తూరు, చియ్యవరం, కాసరం, కొణతనేరి, పెద్ద కనపర్తి, పెద్ద కన్నలి, పొయ్య, పూడి, తంగేళ్ళపాళెం, తాటిపర్తి, తొట్టంబేడులున్నాయి. ఇందులో సగం ఎంపిటిసి స్థానాలు మహిళలకు కేటాయించారు. దాంతో అభ్యర్థుల వేటలో అధికార ప్రతిపక్ష పార్టీ నిమగ్నమై ఉన్నాయి.

## పెట్టుబడుల్లేక డీలా పడుతున్న వైసిపి...ముఖం చాటుతున్న ఆశావహులు




శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: ఎన్నికలంటే ఆషామాషి కాదు. మంది మార్బాలంతో పాటు నేటి పరిస్థితి పెట్టుబడి పెట్టాలి. మరి పెట్టుబడి పెడితే మళ్ళీ ఎలా సంపాదించాలి? అనే సందిగ్ధంలో వైకాపా ఆశావహులు కొట్టు మిట్టాడుతున్నారు. సోమవారం నుంచి నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకుకుర అభ్యర్థులెవరన్నది ఖరారు కాలేదు. అధికార పార్టీలో పార్టీ టిక్కెట్టు కోసం పోటీలు పడుతుండగా ప్రతిపక్షంలో అభ్యర్థుల్లేక తిప్పలు పడుతున్నారు. ఎన్నికలకు పెట్టుబడి పెట్టాలి, ఈ మొత్తం ఎవరు ఇస్తారు? పార్టీ అధిష్టానం మాత్రం పెదవి విప్పలేదని తెలిసింది. ఇక స్థానిక నాయకుడు కూడా పోటీకి సమాయత్తం చేస్తున్న వారికి ఎలాంటి హామీ ఇవ్వటం లేదు. అయితే రాబోయేది తమ ప్రభుత్వమే అని అప్పుడు సంపాదించుకోవచ్చునని ఇస్తున్న భరోసా పోటీ చేసే వారిలో ఉత్సాహాన్ని, ధైర్యం నింపటం లేదని చర్చించు కుంటున్నారు. అంతేకాక సగం సీట్లు మహిళలకు కేటాయించారు. దాంతో అభ్యర్థులు కూడా కరువయ్యారు. ఒక్క ఏర్పేడు మండలంలో మాత్రం అభ్యర్థిని ఖరారు చేసుకున్నట్లు సమాచారం. ఎన్నికల ప్రకటనకు ముందు పోటీకి ఉత్సాహం చూపిన వారు కూడా మాజీ ఎంఎల్ఏకు ముఖం చాటేస్తున్నారని ఆయన ఫోన్లు కూడా తీయటం లేదని చర్చించుకుంటు న్నారు. ఇక మండలంలోని నాయకులు తాము సగం పెట్టుబడి పెడతాము. మిగలిన సగం మాజీ శాసనసభ్యుడు ఇస్తే సై అంటున్నారు. కానీ మాజీ పెదవి విప్పటం లేదని చర్చించుకుంటున్నారు.

**అభ్యర్థుల వేట :**
వైకాపా పార్టీ అధికారంలో ఉన్నపుడు సంపాదించుకున్న వారు నేడు కనబడటం లేదు. ప్రభుత్వం, అధికారం ఉన్నపుడు ఎంపిటిసిలు, సర్పంచ్‌లను పక్కన పెట్టి అంతా తామై మండలాల్లో పెత్తనం చెలాయించిన వారు నేడు కనుమరు గయ్యారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లో పరిస్థితి దయనీయంగా మారింది. ఏర్పేడులో చక్రం తిప్పిన నాయకుడు నేడు సైలెంట్‌గా మారారు. పోటీలకు పెట్టుబడి పెట్టి తాము యాచకులుగా మారాలా? అన్నట్లు ముఖం చాటేస్తున్నారు. అంతేకాక పార్టీ కార్యాలయంలో మండలాలకు సంబంధించిన ఇన్‌చార్జిలంటూ బోర్డులు పెట్టుకున్న వారు నేడు పార్టీ కార్యాలయంలో కనబడటం లేదు. మాజీ శాసనసభ్యుడు మాత్రం కసరత్తు చేసుకుంటున్నారు. అయితే పోటీకే కాదు. కనీసం నామినేషన్ వేయటానికి కూడా ఎవరూ ముందుకు రావటం లేదని తెలిసింది. ఇక నాయకులు కూడా గతంలో పేరుకు మాత్రమే పదవి పెత్తనమంతా కార్యాలయంలోని పిఏలదే సాగిందని నొచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితిలో పార్టీ అధిష్టానం ఏమో ఏక గ్రీవాలు కాకూడదంటూ హెచ్చరిస్తూ కాణీ విదిల్చక పోగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పంచాయతీల్లో పోటీలకే అభ్యర్థుల్లేక వెంపర్లాడుతున్నారు. ఆర్థిక భరోసా ఇస్తే తప్ప ఎవరూ రంగంలో దిగే ఆలోచనలో లేదు. దాంతో ఈ ఎన్నికల్లో కూటమి గెలుపు నల్లేరుమీదనడకే అంటున్నారు. మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి.

## దుర్గమ్మ సేవలో అంజూరు



శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా వివిధ ఆలయాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని పూజలు జరుపుతున్నారు. ఈ నేపధ్యంలో నవమి సందర్భంగా సోమవారం ఆయన నడచుకుంటూ కనకాచలంపై వెలసిన అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. సమాజం సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పంటలు పండించాలని ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటూ పూజలు జరిపినట్లు వివరించారు. ఆయనతో పాటు ప్రసాద్, ధన, సాయి, అజాద్, షాజహాన్‌లు ఉన్నారు.

## తప్పిపోయిన వృద్ధుడు

శ్రీకాళహస్తి అక్టోబర్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి చెందిన తాళ్ళూరు రమణయ్యానాయుడు(73) ంరెండు రోజులుగా కనబడుట లేదని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఆదివారం సాయంత్రం ఎస్‌డికె నగర్‌లో కనబడినట్లు చెబుతున్నారు. ఎవరికైనా కనిపిస్తే చరవాణి 9701572909కు సమాచారం అందించాలని కోరారు. రెండు రోజులుగా కనబడక పోవటంతో కుటుంబసభ్యులు తెలిసిన చోటల్లా వెతుకుతున్నట్లు వివరించారు.

## మహిషాసుర మర్ధినిగా అమ్మవారు



ఏర్పేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మండలంలోని గుడిమల్లం ఆలయంలో కన్నుల పండువగా నవరాత్రి దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతున్న గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో ఉత్సవాల నిర్వహణను చక్కగా నిర్వహించటంలో ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు అధికారులకు స్పష్టమైన సూచనలు చేసారు. దసరా ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. అలాగే అతిదుల తాకిడి కూడా పెరిగింది. వచ్చిన అతిధులకు ప్రోటోకాల్ మేరకు స్వాగతం పలుకుతున్నారు. అలాగే భక్తులకు సదుపాయాలతో పాటు మధ్యాహ్నం వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా భోజన వసతి కల్పించారు. ఇక దసరా ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చలువ పందిళ్ళను ఏర్పాటు చేసారు. సోమవారం అమ్మవారిని 'మహిషారసుర మర్ధిని' అలంకారం జరిపారు. మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు.

## నీటి కష్టం తెలియగానే...స్పందించిన ఎమ్మెల్యే



ఏర్పేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: నీళ్ళు లేక అల్లాడుతున్న ప్రజల కష్టాన్ని తెలుసుకున్న వెంటనే స్పందించి, అదే రోజు సమస్యను పరిష్కరించారు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి. ఏర్పేడు మండలం ముసలిపేడు పంచాయతీ బత్తినయ్య ఎస్టీ కాలనీలో తాగునీటి మోటార్ కాలిపోవడంతో గత కొన్ని రోజులుగా ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్ళగానే ఆయన వెంటనే ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడుకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో బూత్ ఇన్‌చార్జి వై.మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో కాలిపోయిన మోటార్‌ను వైండింగ్ చేయించి, పంపును రిపేర్ చేసి తిరిగి బావిలో దింపారు. దీంతో కాలనీలో నీటి సరఫరా తిరిగి ప్రారంభమైంది. నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని బాధపడుతున్న కాలనీ వాసులు ఇప్పుడు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి, మండల అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడుకు, మనోహర్ నాయుడుకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రీన్ ప్యానెల్ ఇండస్ట్రీస్ ఉద్యోగాలకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు

తొట్టంబేడు , అక్టోబర్ 19 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ కనెక్ట్ డ్రైవ్‌లో భాగంగా ప్రముఖ పారిశ్రామిక సంస్థ గ్రీన్ ప్యానెల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లో వివిధ విభాగాల్లో మొత్తం 36 ఉద్యోగ ఖాళీల భర్తీకి ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో ఫ్రెషర్స్‌తో పాటు సంబంధిత రంగాల్లో 2 నుంచి 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారికి అవకాశాలు కల్పించామన్నారు. మెషినిస్ట్ సాంకేతిక నిపుణులు వెల్డర్లు, రిగ్గర్లు, విద్యుత్ సాంకేతిక నిపుణులు, సహాయకులు, విద్యుత్ ఆటోమేషన్ అసిస్టెంట్ మేనేజర్లు, లాజిస్టిక్స్ సూపర్ వైజర్లు, కెమిస్టులు, గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీలు తదితర విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. అభ్యర్థులు ఐటీఐ ఫిట్టర్, ఐటీఐ ఎలక్ట్రికల్, ఐటీఐ/ఇంటర్మీడియట్, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీఎస్సీ కెమిస్ట్రీ, బీటెక్ ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ విద్యార్హతల్లో ఏదో ఒకటి కలిగి ఉండాలి. మొత్తం 36 ఖాళీలు ఉండగా వేతనం సంవత్సరానికి రూ. 2.10 లక్షల నుంచి రూ. 7లక్షల వరకు ఉంటుంది. వయస్సు 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులుఅని అన్నారు. రౌతుసురమాల, తొట్టంబేడు మండలం శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లాలో నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా నైపుణ్యం తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 9000109045, 6303578886, 9988853335 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## బహదూరుపేట వాసవి అమ్మవారి సేవలో రిషితా రెడ్డి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం



ఉప్పు వీధిలో కొలువైన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన రిషితా రెడ్డికి అర్చకులు వేద మంత్రోచ్చారణలతో, మంగళ వాయిద్యాల స్వాగతం పలికారు. అమ్మవారి విశేష అలంకరణను తిలకించిన ఆమె ఎంతో భక్తి భావంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని మనసారా ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనంతో పునీతులయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు రిషితా రెడ్డికి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ

### - రేపటి నుండి నామినేషన్లు స్వీకరణ

చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: జిల్లాలో 27 జడ్పీటిసీ, 370 ఎంపిటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యింది. జడ్పీటిసీ, ఎంపిటిసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల్లోపు సంబంధిత ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు సమర్పించాల్సి వుంటుంది. ఈ సమయాల్లో ఎన్నికల అధికారులు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. 24వ తేదీ దాఖలైన నామినేషన్ల పరిశీలన కార్యక్రమంను ఎన్నికల అధికారులు నిర్వహిస్తారు. 25వ తేదీ నామినేషన్ ఫారాల్లో ఎదైనా తప్పులు జరిగి అధికారులు తిరస్కరించిన నామినేషన్లపై అప్పీలు చేసుకోవచ్చును. 26వ తేదీ ఎన్నికల అధికారి తిరస్కరణకు గురైన నామినేషన్లపై తుదది నిర్ణయం తీసుకుంటారు. 27వ తేదీ నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించు కోవచ్చును. 27వ తేదీ సాయంత్రం ఎన్నికల అధికారి ఎన్నికల పోటీలో వున్న జడ్పీటిసీ, ఎంపిటిసీ అభ్యర్థుల పేర్లను నోటీసు బోర్డులో ప్రకటిస్తారు. నవంబర్ 3వ తేదీ జడ్పీటిసీ, ఎంపిటిసీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 4వ తేదీ ఎన్నికల అధికారి అనుమతితో అవసరమైన స్థానాల్లో రీపోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 5వ తేదీ జడ్పీటిసీ, ఎంపిటిసీ అభ్యర్థుల ఓట్లను లెక్కించి గెలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారి ధృవీకరణ పత్రాలు జారీ చేస్తారు.

## వైకాపా కార్యకర్తపై దాడి!



చిత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సయ్యద్ పై ఆదివారం నామినేషన్ కేంద్రం వద్ద కొంతమంది దాడి చేశారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో పోలీసులు సయ్యద్ పై దాడి చేసిన వారిని అడ్డుకున్నారు. కొంగారెడ్డిపల్లి వెంకటేశ్వర కాలనీ నామినేషన్ కేంద్రం వద్ద ఆదివారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రం ఇలుపల ఉన్న వైకాపా కార్యకర్తపై కొంతమంది దాడికి పాల్పడ్డారు. అక్కడే ఉన్న వన్ టౌన్ ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్య పోలీసులతో అక్కడికి చేరుకుని అడ్డుకుని సయ్యద్ ను రక్షించారు.